
ప్రజాశక్తి
గురువారం 24 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





## పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి :కమిషనర్

**ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ ) కార్యక్రమంలో వ్యాపారవేత్తలు భాగస్వాములు కావాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. పి 4 కార్యక్రమం అమలులో భాగంగా ఎన్జీవోల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. పి 4 కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన బ్రోచర్లను ఎన్జీవోలతో కలిసి కమిషనర్ ఆవిష్కరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, వివిధ ఎన్జీవోలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# డిఆర్సిలో 'కరేడు' కాక..!

**జిల్లాలో ప్రస్తుతం ప్రధాన సమస్యగా ఉన్న కరేడు భూసేకరణ అంశం జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం (డిఆర్సి) వాడీగా వేడిగా సాగింది. కరేడు రైతులు, ప్రజలు ఆందోళనలో ఉన్నారు. భూసేకరణ వెనక్కి తీసుకోవాలని వైసిపి సభ్యులు, నాయకులు, ఎంఎల్సి తూమాటి మాధవరావు సభలో ప్రస్తావించారు. కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దీనికి అడ్డుపడ్డారు. కంపెనీకి, అనుకూలంగా మాట్లాడడంతో ఒక్కసారిగా వాగ్వాదం జరిగింది. నువ్వెంతంటే..నువ్వెంత అంటూ గొడవలకు దిగారు. టిడిపి ఎంఎల్ఎలు డిఆర్సిలో కరేడు అంశం ఏమిటని మాధవరావుపై ప్రశ్నించారు. మంత్రులు, ఎంఎల్ఎలు మూకుమ్మడిగా వైసిపి ఎంఎల్సి మాధవరావుపై విరుచుకుపడ్డారు. ముగ్గురు ఎంఎల్సిలున్నా కూడా ఒక్క ఎంఎల్సి హాజరు అవకాశంతో అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. చేసేదేమీ లేక మాధవరావు మీరే మాట్లాడుకోండి అంటూ సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు.. అటు తరువాత వ్యవసాయం, ఇరిగేషన్, హౌసింగ్ అంశాలపై సభలో మాట్లాడారు. మరోసారి అన్ని అంశాలు చర్చిస్తామని మంత్రులు వెళ్లిపోయారు.**

-'తూమాటి'..'ఇంటూరి' వాగ్వాదం
-టిడిపి నేతల మూకుమ్మడి మాటల యుద్ధం
-సభ నుంచి ఎంఎల్సి వాకౌట్
-తూతూ మంత్రంగా డిఆర్సి సమావేశం

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

కరేడు అంశంపై డిఆర్సి సమావేశం భగ్గుమంది. బుధవారం ఇన్చార్జ్ మంత్రి, డిఆర్సి ఛైర్మన్ ఎండి ఫరూక్ అధ్యక్షతన జెడ్పి సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ హాజరయ్యారు. తొలుత వ్యవసాయ రంగం గురించి చర్చించారు. ఎరువుల కొరత, సాగు తదితర అంశాలపై చర్చసాగుతుండగా, వైసిపి ఎంఎల్సి తూమాటి మాధవరావు కరేడు భూసేకరణ అంశం లేవనెత్తారు. ఇప్పటికే రైతులు ఆందోళన చెందుతుంటే సిఎం రామాయపట్నంలో 20 వేల ఎకరాలు భూసేకరణ చేస్తామని చెప్పారని, అసలు అంత భూమి ఎందుకని, జిల్లాలో ఖాళీగా ఉన్న చోట్ల పరిశ్రమలు పెట్టుకోవాలని, కరేడును వదిలేయాలని కోరారు. దీంతో కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు జోక్యం చేసుకొని, రైతులు, ప్రజలు సానుకూలంగా ఉన్నారని, పరిశ్రమలు వస్తే ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందన్నారు. దీంతో ఒక్కసారిగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ప్రజలను ఎంఎల్ఎ మోసం చేస్తున్నారని, అక్కడొకమాట, ఇక్కడొక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. దీంతో ఎంఎల్సి, ఎంఎల్ఎల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది.

సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాధవరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమైనా ఉంటే అసెంబ్లీలో మాట్లాడుకోవాలని, డిఆర్సిలో ఏమిటని ప్రశ్నించారు. మంత్రులు ఫరూక్, ఆనం రామ నారాయణరెడ్డి, ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ప్రశాంతిరెడ్డి, అంతా ఒక్కసారిగా మాధ వరావుపై విరుచు కుపడ్డారు.ఒకే ఒక్క వైసిపి ప్రతినిధిగా ఉన్న మాధవరావు చేసేదేమి లేక సభను నుంచి వెళ్లిపోయారు..


సభలో తూమాటి, ఇంటూరి మధ్య మాటల యుద్ధం

**'బంగారు' కుటుంబాలు సృష్టిస్తాం**

నెల్లూరు జిల్లాలో 1,06,800 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. 2,84,000 మంది ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారని తెలిపారు.వీరికి 1825 మంది మార్గదర్శకులుగా ఉంటారన్నారు. 25వేల కుటుంబాలను దత్తత తీసుకున్నామన్నారు.దీనిని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. దీనిపై ఎంఎల్ఎలు కావ్య కృష్ణారెడ్డి, ప్రశాంతి రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ అగ్రికల్చర్ అసిస్టెంట్ల విషయంలో రేషనలైజేషన్ ప్రక్రియ ప్రకారం చర్య చేపట్టామన్నారు.అవసరమైన ప్రదేశాలలో వ్యవసాయ సహాయకులను డిప్యుటేషన్ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. కరేడు వద్ద నిర్మించ తలపెట్టిన ఇండో సోల్ కంపెనీకి సంబంధించి 4,800 ఎకరాల మాత్రమే నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. మిగతా వారి జీవనోపాధికి ఎటువంటి ఆటకం ఉండదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని అవసరమైన మేర ఇండెంట్ పెట్టామన్నారు. కొందరు రైతులు ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారని అలా కాకుండా అవసరం మేర వినియోగించుకోవాలని తెలిపారు. గత ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు సమావేశంలో సూచించినట్లు సాగు నీటిని కేటాయించామన్నారు. ఇప్పటివరకు 23 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారు.రానున్న రెండు మూడు నెల్లో మరింత నీరు చేరుతుందని తెలిపారు. అనుకూల వాతావరణం దృష్ట్యా ఎస్సార్ బీసీ, కుందూరు నుండి పెన్నా నదికి నీరు చేరుతుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు. సాగునీరు ఎక్కడ వృథా కాకుండా చర్యలు చేపడుతామనితెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రిజర్వాయర్ ను పటిష్టపరచాల్సిన అవసరం ఉందని, కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ సర్వేపల్లి రిజర్వాయర్ను పటిష్టపరిచే విషయమై తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 2, 3 తారీకులలో ఆత్మకూరు లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సుమారు 60 కంపెనీలు వచ్చాయని తద్వారా 1300 నుండి 1400 వరకు అపాయింట్మెంట్ లెటర్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటిఐ, పాలిటెక్నిక్ తదితరులు ఉండవచ్చని ఈ కార్యక్రమంలో నైపుణ్యత శిక్షణాభివృద్ధి సంస్థ కూడా ఉంటుందన్నారు. సుమారుగా 200 నుంచి 300 వరకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జగన్న కాలనీలు అనర్హులకు ఇచ్చారని, వారు ఇంటిని ఉపయోగించుకోకుండా ఖాళీగా ఉంటారని, ఇళ్లు లేని వారికి వాటిని కేటాయించాలని కోరారు.

## కరేడులో భూసేకరణను విరమించుకోవాలి

**ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ**

**ప్రజాశక్తి-నెల్లూరు :** అభివృద్ధి పేరుతో కూటమి ప్రభుత్వం ఏడాదిలో 3 పంటలు పండుతున్న భూములను స్వాధీనం చేసుకునేందుకు విడుదల చేసిన జిఒను తక్షణమే రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్లో ఆ సంఘం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, అధ్యక్షులు పి.శ్రీరాములు, ఉపాధ్యక్షులు మూలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం రామాయపట్నం పోర్టు నిర్మాణానికి భూములు అవసరమని చేవూరు, రావూరు, ఆవులవారి పాళెం, మోడిపాళెం ప్రాంతాలల్లో భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ఆ ప్రాంత రైతులు తమ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారన్నారు. ఇటీవల తాము ఆ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో భూ సేకరణ చేసే సమయంలో ప్రభుత్వం ఆ ప్రాంత రైతులకు చేసిన హామీ మేరకు నెలకు రూ.3 వేలు నగదు, బక బస్తా బియ్యం, ఉపాధి హామీ పనులు వంటివి నేటికీ అమలుకు నోచుకోలేదని తాము గుర్తించామన్నారు. ఆవులవారి పాళెం, మోడిపాళెం ప్రాంత ప్రజలకు పునరావసం చూపించేందుకు మరో ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ ఉపాధి చూపించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కూటమి ప్రభుత్వం కరేడు ప్రాంతంలో ఇండో సోల్ (సోలార్ ప్లేట్స్ తయారీ) పరిశ్రమ స్థాపించేందుకు అవసరమైన మేరకు రైతులు ఇవ్వాలని , నష్ట పరిహారంగా లక్షల రూపాయలు అందజేస్తామని ప్రకటిస్తే అక్కడి రైతాంగా ఒక్క సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని చెప్పారన్నారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎంఎల్ఎ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారనిన్నారు. ఈనేపథ్యంలో రైతులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో భూమి స్వాధీనం చేసుకొనేందుకు అనుకూలంగా విడుదల చేసిన జిఒలు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం నాయకులు

### పారిశుధ్య పనుల పర్యవేక్షణ

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :** డ్రెయిన్ కాలువలలో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8 వ డివిజన్ ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాల పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. డ్రెన్ కాలువలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తొలగించారు.

### ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో మున్సిపల్ కమిషనర్ కె అనూష ఆధ్వర్యంలో సచివాలయ శానిటేషన్ సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు గురించి వివరించారు.

## స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోపొద్దు

**సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్**

**ప్రజాశక్తి-నెల్లూరు**

కూటమి ప్రభుత్వం ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై అధనపు భారాలు మోపడం దారుణమని, ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం 54వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతంలో ఉన్న విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారుఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచుతుందని.. 'బాధుడే.. బాదుడు' అన్న పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టి , తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామంటూ హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తరువాత స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో ప్రజలపై అధనపు భారం మోపడం దారుణమన్నారు. గతంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే వాటిని పగలగొట్టాలని పిలుపు నిచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తమ ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.అనంతరం స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ అధికారి కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు,సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్, కార్యదర్శి కత్తి పద్మ, 53,54 డివిజన్ల శాఖ కార్యదర్శులు గడ్డం శ్రీనివాసులరెడ్డి, జాఫర్,నాయకులు వెంకటరత్నం ,రాంమోహన్,ఆర్టీసి బాబు ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లాకార్యదర్శి మూలం రమేష్

### చేపల మార్కెట్లో పరిశీలన

**ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :** నెల్లూరు నగరం లోని 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్ ప్రాంతంలోని చేపల మార్కెట్లో సౌకర్యాలను స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, శ్రీధర్ తో కలిసి మేయర్ స్రవంతిజయవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ సముదాయం లో వాటర్ ఫెసిలిటీ, షెడ్ వంటి సౌకర్యాలు మెరుగుపరచాలని మార్కెట్ సముదాయం వినియోగదారులు కోరారని అన్నారు.త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఫిజియోథెరపీ

**ప్రజాశక్తి -గుడ్లూరు :** గుడ్లూరు లోని ప్రభుత్వమెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత స్కూల్లో దివ్యాంగుల విద్యార్థులందరికీ ఫిజియోథెరపీ చికిత్స ఉచితంగా చేయనున్నట్లు ప్రభుత్వ వైద్య అధికారి కె సురేష్ బుధవారం తెలిపారు భవిత పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ ఫిజియో జెడ్పి చికిత్స బుధవారం నిర్వహించారు.ఎంఈఓ జి గోవర్ధన్ పాల్గొన్నారు

### సుపరిపాలనలో తొలి అడుగు

**కందుకూరు :** ప్రజలకు జవాబుదారీతనంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.కందుకూరు పట్టణంలోని 19 వ వార్డులో బుధవారం సాయంత్రం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్, వార్డు నాయకులు దండే శ్రీనివాసరావు, ముస్తాక్, మసూద్, హర్షత్, దండే ఏడుకొండలు, మద్దిశెట్టి రవి గంటా శ్రీకాంత్ ,దండే సునీల్ బాలమోహన్, తిరుమల శెట్టి ప్రసాద్ ఉన్నారు.

**రాపూరు :** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు అమలవుతున్నాయని టిడిపి మండల నాయకుడు చెన్ను అశోక రెడ్డి తెలిపారు. బుధవారం రాపూరు లో టిడిపి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు నల్ల వడ్ల. వెంకటరమణారెడ్డి, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఉన్నారు.

**తోటపల్లిగూడూరు :** వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిం దేమీ లేదని సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తోటపల్లిగూడూరు మండలం వరక విపూడి పంచాయతీలో బుధవారం సుపరి పాలనలో టీడీపీ తొలి అడుగు కార్యక్రమం జరిగింది. టీపీగూడూరు సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రమో హన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైసీపీ ఎందుకు అని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు.



### కేంద్రీయ విద్యాలయాలను పిఎం పోషణ్ పథకంలో చేర్చండి

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాలను పీఎం పోషన్ పథకం కిందకు తీసుకురావాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొత్తూరు సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ఎన్‌సిసి యూనిట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఇందుకు సంబంధించి వినతి పత్రాలను అందజేశారు. ఎపితో సహా దేశవ్యాప్తంగా స్థాపించబడిన ప్రధానమంత్రి కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ,

### యాక్సెస్ బ్యాంక్ ఖాతాదారుల ఆందోళన

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

యాక్సెస్ బ్యాంక్‌లో నాలుగు రోజుల నుంచి జరుగుతోన్న గందరగోళంలో ఈ బ్యాంక్‌లో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. బ్యాంక్ కుంభకోణంలో కోట్ల రూపాయాలు దారి మళ్లడంతో తమ నగదు ఏం జరిగిందోననే ఆందోళన కలిపిస్తోంది. ఏడు నెలల క్రితం ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో మేనేజర్ మధన్‌మోహన్‌రావు కేసు పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు తప్పు ఎవరు చేశారో స్పష్టంగా కనిపిస్తుండడంతో నేరుగా ఆ వ్యక్తులపైనే కేసు పెట్టాలని యాక్సెస్ బ్యాంక్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం., బుధవారం మరోసారి నెల్లూరు రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు బ్యాంక్ మేనేజర్, ఇతర అధికారులను విచారించారు.

## ఖనిజ నిక్షేపాలను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయొద్దు

**సిపిఎం ప్రతినిధి బృందం**

**ప్రజాశక్తి - లింగసముద్రం**

లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో బయటపడిన ఖనిజ నిక్షేప ప్రాంతాలను బుధవారం సిపిఎం ప్రతినిధి బందం,యర్రా రెడ్డిపాలెం, అయ్యవారిపల్లి ప్రాంతంలో భూములను పరిశీలించింది. మిషనరీ ద్వారా తీస్తున్న ఐరన్ ముక్కలను పరిశీలించారు.ఆయా ప్రాంతంలో వెలికితీస్తున్న ఖనిజ సంపద,మా ప్రాంత వాసులకే చెందాలని, కార్పొరేట్ సంస్థ జిందాల్ కంపెనీకి ధారాదత్తం చేస్తే ఊరుకొనేది లేదని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలోని లింగసముద్రం, యర్రారెడ్డిపాలెం, జంగారెడ్డి కండ్రిక,ఆర్‌ఆర్ పాలెం,అయ్యవారిపల్లి తదితర గ్రామాలలో ప్రభుత్వ భూములు,కొండలు,పట్టా భూములు సుమారు 790 ఎకరాలు, జియోగ్రాఫికల్ సర్వే అధికారుల ద్వారా ఐరన్ ఓర్ నిక్షేపాలు ఉన్నట్లు నిర్ధారించారని, ఈ సంపద అంతా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు గుట్టు చప్పుడు కాకుండా, జిందాల్ కంపెనీకి కట్టబెట్టడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వమే ఖనిజ సంపదను వెలికి తీసి,ఈ ప్రాంతంలో ఉక్కు కర్మాగారాన్ని పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా కాదని కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టాలనని చూస్తూ వివిధ పార్టీలు ప్రజాసంఘాల ద్వారా ఐక్యవేదిక నిర్మాణం చేపట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతినిధి బృందంలో సిపిఎం గుడ్లూరు లింగసముద్రం వలేటివారిపాలెం మండల నాయకులు,కొట్టే వెంకయ్య, దువ్వూరి జాన్ ఉన్నారు.


డ్రిల్లింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## గిరిజనులకు భూములు దక్కేలా చర్యలు

**ప్రజాశక్తి - సైదాపురం :** సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ, కమ్మవారిపలి గ్రామం గద్దల తిప్ప పైబాగానే 793.సర్వే నెంబర్ లో సాగు భూమి,అనేక సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించేందుకు సైదాపురం రెవెన్యూ అధికారులు ప్రయత్నించడాన్ని యానాదుల సంక్షేమ సంఘం ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం నాయకుల బృందం బుధవారం సైదాపురం తహశీల్దార్‌తో చర్చించింది. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య,మాట్లాడుతూ గతంలో పని చేసిన తహశీల్దార్ ఈగ రమాదేవి, ఇలాంటి ప్రయత్నాలు చేయగా తాము కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రయత్నాలను విరమించుకున్నారన్నారు. కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి యానాదులు సాగు చేసుకుంటున్న భూములు వారికే దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ,తిరుపతి జిల్లా అధ్యక్షులు, తలపల చెంచు మల్లికార్జునరావు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, స్థానిక గిరిజనులు, ఏకోలు వెంకటయ్య, ఏకోలు శ్రీనివాసులు, కోలా రమేష్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

## 'ఇఎస్ఐ' ఆస్పత్రికి టెండర్లు పిలవండి..

**కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి వేమిరెడ్డి**

**ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి**

నెల్లూరు జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వారికి భరోసానిచ్చేలా ఉన్న ఇఎస్ఐ ఆసుపత్రికి వెంటనే టెండర్లు పిలిచి, వెంటనే పూర్తి చేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఉపాధి శాఖ, మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ ను పలు దఫాలుగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. బుధవారం కేంద్రమంత్రిని మరోసారి కలిశారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నెల్లూరు జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని గత ఏడాది కాలంగా కేంద్ర మంత్రిని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులను, స్థల పరిశీలన పూర్తయిన వివరాలను మంత్రికి వివరించారు. నెల్లూరులో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి మరియు సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కేంద్రమంత్రి దష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రికి ఇప్పటికే తగిన స్థలాన్ని గుర్తించామని, అదనంగా, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం ఎకరా భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఈ స్థలాలు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని, సంబంధిత అధికారుల తనిఖీలు కూడా సక్రమంగా పూర్తయ్యా యన్నారు. నెల్లూరులో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు వల్ల శ్రామిక వర్గ జనాభాకు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో అసంఘటిత రంగంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న కార్మికులకు ఒక వరం అవుతుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

### 13 మంది ఉద్యోగాలకు ఎంపిక

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరుకి సమీపంలోని కనుమళ్ల గ్రామం లోని మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులలో 72 మందికి గాను 13 మందికి ప్రముఖ బహుళ జాతి సంస్థ సావంటిస్ లో ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు అభినందిస్తూ, ఉద్యోగాలు సాధించిన వెంటనే అలసత్వం రానివ్వకుండా ఇంకా పట్టుదలతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికల ప్రక్రియ 19 జులై న మొదలై, 4 దశలలో జరిగిన వివిధ పోటీ విభాగాల్లో ఉత్తమ ప్రతిభసాధించిన విద్యార్థినులకు ఈ అవకాశం లభించిందని , ప్రస్తుతం ఉన్న ఆర్థిక మాంధ్యం పరిస్థితుల్లో కూడా ఈ కంపెనీ తరుపున అవకాశం కలిగిన కళాశాలల్లో మలినేని సుశీలమ్మ కళాశాల కుడా ఉండటం చాలా ఆనందించతగ్గ విషయం అని ఈ కళాశాల ఉపాధి కల్పనా అధికారిణి ఆర్. స్రవంతి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ అన్నమనేని గోపాల కష్ణ మూర్తి, వివిధ విభాగాధిపతులు, నాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

### విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి-కందుకూరు :** పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం బాలికలకు అవగాహన కల్పించుటకు "గుడ్ టచ్,బ్యాడ్ టచ్" మధ్య తారతమ్య ములను తెలియజేసే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కందుకూరు టౌన్ ఎస్.ఐ శివ నాగరాజు మాట్లాడుతూ నైతిక విలువలు దిగజారిన ప్రస్తుత రోజుల్లో మైనర్ బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మీద అవగాహన కలిగి ఉంటే వేదింపులకు గురికాకుండా జాగ్రత్త వహించవచ్చని బాలికలకు తెలిపారు. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ బాలికలకు అసౌకర్యంగా ఏం జరిగినా వెంటనే తల్లిదండ్రులకు, మేనేజ్మెంట్‌కి తెలపాలన్నారు. ఎ ఎస్ఐ వెంకటేశ్వర్లు ,ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ డి.శశికళ జ్యోతి,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంక టేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, డీన్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ శివ నాగరాజు

### ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో ఇద్దరు అరెస్టు

**ప్రజాశక్తి-కందుకూరు :** ఎర్రచందన స్మగ్లింగ్ కేసులో ఉలవపాడు మండలం కరేడుకు చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.కరేడుకి చెందిన చింతం శ్రీహరి రెడ్డి ,బడితల అశోక్ అనే వ్యక్తులను నెల్లూరు సెంట్రల్ క్రై స్టేషన్ పోలీసులు తీసుకువెళ్లారు.కరేడుకి చెందిన ఇద్దరు మహిళలను ఉలవపాడు పోలీసులు ఇదే కేసులో విచారిస్తున్నారు. కరేడు నుంచి చెన్నై తరలిస్తుండగా గత గురువారం తిరుపతి జిల్లా వరదయ్యపాలెం పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ కేసు ఇప్పటికే వినోద్ రెడ్డి పోలీసుల అదుపులో ఉన్నారు. వరదాయపాలెం పోలీసులతో పాటు నెల్లూరు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు ఉమ్మడిగా దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ సమ్మె యథాతథం

**ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ**

**ప్రజాశక్తి-నెల్లూరు**

మున్సిపల్ కార్మికుల సమ్మె యథాతథంగా కొనసాగుతుందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు ప్రకటించారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ సమావేశానికి హాజరైన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎపి మున్సిపల్ వర్కర్ల్స అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు, మున్సిపల్ కార్మికులు కలిసి 9వ డివిజన్ ప్రాంతంలోని పారిశుధ్య పనులు కాంట్రాక్టర్‌కు అప్పగించే టెండర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేసేందుకు కార్మికులు ప్రదర్శనగా బారాషాహిద్ దర్గా నుంచి జడ్పి కార్యాలయానికి చేరుకొనే ప్రయత్నం చేశారు. కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో పోలీసులు వారిని నిలిపివేశారు.ఇంతలో ఇన్‌చార్జి మంత్రి ఫరాక్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుంచి జడ్పి సమావేశ మందిరానికి చేరుకున్నారు. ఈ వాహనాలను అడ్డుకొనేందుకు నాయకులు ప్రత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.మున్సిపల్ కార్మికులను భయాం దోళనలకు గురిచేసేందుకు పోలీసులు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనర్సయ్యను పోలీసు వాహనంలో ఎక్కించుకొని స్టేషన్‌కు తరలిస్తున్నామని చెప్పి కొంత దూరం తీసుకెళ్ళి పోలీసు వాహనం నుంచి దింపి వేశారు. నాయకులు, కార్మికులు మంత్రి పి.నారాయణ వద్దకు చేరుకొని పారిశుద్ధ్య పనులు కాంట్రాక్టర్‌కు అప్పగించేందుకు టెండర్ల ప్రక్రియ వ్యవహారం మానుకోవాలని కోరారు. దీనిపై మంత్రి ఆ పనులు టెండర్లు వేసి మీరు సొంతం చేసుకోవాలంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో కాంట్రాక్టు పద్ధతి పనికిరాదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ప్రతి సమస్యకు పోరాటం చేయాల్సిన పరిస్థితి పాలకులు చూపిస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్య పరిష్కారానికి చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె.పెంచలనర్సయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, అజీజ్, సుధాకర్,వజ్రమ్మ, కామాక్షమ్మ, భారతి పాల్గొన్నారు.


మంత్రి నారాయణను కలిసి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, పారిశుధ్య కార్మికులు

## 'సుపరిపాలనలో తొలిఅడుగు'

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట :** అధికారంలోకి వచ్చిన 13 నెలల్లోనే ఇచ్చిన హామీలను 80శాతం పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుందని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కృష్ణాపురం, కొలిమిట్టపాలెం, మొత్తలు గ్రామాల్లో ఎంఎల్‌ఎ పర్యటించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, జెడిపి వైస్ చైర్మన్ శ్రీకాంత్ జయకృష్ణ, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచుకిషోర్, మండల అధ్యక్షులు పవన్‌రెడ్డి, మత్స్యకార నాయకులు పమాంజి నరసింహ, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వింజమూరు :** వింజమూరులో పాతూరు శ్రీ షిరిడి సాయిబాబా వీధి పాతబస్టాండ్ సెంటర్‌లో ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోద నర్సారెడ్డి, టౌన్ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, కో కన్వీనర్ ఎం.శ్రీనివాస నాయుడు, తిరుపతయ్య, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయుడు, వెంకటకృష్ణ, టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కలిగిరి :** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కలిగిరి మండలంలోని అంబటి వారి పాలెం గ్రామంలో బుధవారం జరిగింది. ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, చీమల తాతయ్య, అంబటి శంకరయ్య, సుబ్రహ్మణ్యం, రామయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ఆస్పత్రి సౌజన్యంతో వైద్య శిబిరం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :** మండలంలోని వెన్నవాడ పంచాయతీలో నెల్లూరు నారాయణ ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, సంబంధిత వ్యాధులకు సంబంధించిన రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా కంటికి సంబంధించిన టెస్టులు కూడా నిర్వహించారు. కళ్ల ఆపరేషన్ చేయాల్సిన వారిని నారాయణ ఆసుపత్రికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని నారాయణ ఆసుపత్రి పిఆర్‌ఓ రాఘవేంద్ర తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏలూరు కిరణ్, మాధవ్, నరసింహ, టిడిపి అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసులు, ఏలూరు అశోక్, నియోజకవర్గ జనసేన నాయకులు పసుపులేటి శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్లలో ఎంపిడిఒ పరిశీలన

**ప్రజాశక్తి-అనంతసాగరం :** మండలంలోని సోమశిలలో గృహ నిర్మాణ పథకంలో భాగంగా చేపట్టిన లేఅవుట్‌ను ఎంపిడిఒ బుధవారం పరిశీలించారు. ప్రారంభించిన గృహ నిర్మాణాలన్నీ పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కాంట్రాక్టర్ చేపట్టిన నిర్మాణాలను ఇంకనూ పూర్తి చేయాల్సి ఉందని ఈ సందర్భంగా లబ్ధిదారులు కొంతమంది ఎంపిడిఒ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందిస్తూ సంబంధిత హౌసింగ్ అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని తెలియజేశారు.

## జెసితో ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి భేటీ

**ప్రజాశక్తి-కోవూరు :** గత రబీ సీజన్ ధాన్యం కొనుగోలు సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను త్వరితగతిన చెల్లించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గానికి చెందిన వివిధ సమస్యలకు సంబంధించి ఆమె బుధవారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో భేటీ అయ్యారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.8 కోట్ల 36 లక్షల కమీషన్ చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని ఆమె జెసి దృష్టికి తెచ్చారు. 2021 వరదల సందర్భంగా కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం మండలాల్లోని రేషన్ షాపుల్లో తడిసిపోయిన బియ్యం, చక్కెర తాలూకు ఈకెవైసి మిస్సయిన నమోదై ఉన్న స్టాక్ డేటాను సవరించాలని కోరారు.

## విమానాశ్రయ భూసేకరణపై సమీక్ష

**ప్రజాశక్తి-దగదర్తి :** దగదర్తి మండలం దామవరం కొత్తపల్లి గ్రామాల్లో నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ భూసేకరణపై తహశీల్దార్ పి.కృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. విమానాశ్రయ భూసేకరణలో రామవరం గ్రామం వన్ బై వన్ సర్వే నెంబరు కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన నాలుగు కమిటీలతో, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శివ, మండల సర్వేయర్ షేక్ రావిలతో మాట్లాడి వీలైనంత త్వరగా సర్వే నివేదికలను పూర్తిచేసి అందించాలని ఆదేశించారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి :** రైతు సేవాకేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఎడిఎ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎడిఎ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల విఎఎలు, విహెచ్‌ఎలు, ఎంపిఇఒలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మండలాల వారీగా సిబ్బందితో మండలాల్లో ఇంతవరకు అందించిన సేవలను ఇంకా చేపట్టవలసిన లక్ష్యాలను వివిధ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండలాల ఎఒలు, ఎఇఒలు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-మర్రిపాడు :** మండలంలోని పొలిరెడ్డిపల్లి రైతుసేవా కేంద్రంలో వ్యవసాయాధికారి కవిత రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు నానాటికి పెరుగుతుండడంతో భూసారం తగ్గుతున్నదన్నారు. రైతులు తమ పొలాల్లో పచ్చి రొట్ట సాగు చేసుకోవాలని సూచించారు. ఆమెవెంట చినమాచునూరు విఎఎ లక్ష్మీదేవి, పొంగూరు విఎఎ రైతులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-బిట్రగుంట :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని కొంతమంది అధికారులు అరకొర నివేదిక సమర్పించగా కొందరు అధికారులు తమ శాఖల్లో జరిగిన పనులపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. సమావేశంలో అధికారులు తమ నివేదికలను చదివి వినిపిస్తుండగా ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు మాత్రమే వారివారి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశానికి కొందరు ప్రజాప్రతినిధులు డుమ్మాకొట్టారు. కొంతమంది ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా హాజరయ్యారు. మండలంలో అభివృద్ధి కుంటుపడిందని స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు.

## పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :** రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానానికి శ్రీకారం చుట్టారని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలోని జనుకపాలెం 1వ సచివాలయంలో బుధవారం పి4పై గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేంద్ర రెడ్డి, శ్రీహరి, మెట్ల శేషు, నర్సయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ తరగతులు

**ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం :** కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బీసీ కార్పొరేషన్ నిధుల నుండి మహిళలకు కుట్టు మిషన్ నేర్పించే ప్రక్రియ చేపట్టారని బీసీ కార్పొరేషన్ అధికారి తెలిపారు. మహిళలు చేతి వృత్తి ద్వారా ఆర్థికంగా స్వయం ఉపాధి పొందే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కుట్టు మిషన్ శిక్షణ వివరాలు తెలుసుకోవడానికి గ్రామ/వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-దగదర్తి :** రోడ్డు ప్రమాదంలో ఉస్మాన్ షరీఫ్ (23) మృతి చెందడం, స్నేహితుడు గణేష్ గాయాలైన సంఘటన మండలంలోని ఉలవపాళ్ళ సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు నుంచి కావలి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఉలవపాళ్ళ జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిమెంట్ బెంచీలు ఏర్పాటు

**ప్రజాశక్తి-మర్రిపాడు :** మెగా బ్రదర్స్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని జనసేన పార్టీ అధ్యక్షుడు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా జాతర మహోత్సవం

**ప్రజాశక్తి-సంగం :** సంగం చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న మాతా పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో జాతర మహోత్సవం వైభవంగా జరుగుతుంది. అనంతరం నిర్వహించిన ఎద్దుల పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రజలు ఎద్దుల పోటీలను ఆసక్తిగా తిలకించారు.

# 28న విఆర్‌ఎల 'చలో నెల్లూరు'


మర్రిపాడులో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


సంగంలో...

**ప్రజాశక్తి-మర్రిపాడు**
గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 28న చలో కలెక్టర్ కార్యాలయం కార్యక్రమంలో భాగంగా బుధవారం విఆర్‌ఎల జిల్లా ప్రధాన కార్యదర్శి గడి ఓబులేసు ఆధ్వర్యంలో విఆర్‌ఎలతో కలిసి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం తక్కువ వేతనంతో పని చేస్తూ, నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగివారి సమస్యల పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అలాగే రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం విఆర్‌ఎలకు తీవ్ర అన్యాయం చేసింది. ఒక్క రూపాయి వేతనం పెంచకుండా డిఎలను ఉపసంహరించి రికవరీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేతనాలు పెంచి వారసత్వ ఉద్యోగాలు ఇస్తారని ఆశించారు. ఏడాది గడచినా విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్, అటెండర్ డ్యూటీలు వేయడం సరికాదన్నారు. అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల ఎస్‌డి రహంతుల్లా, విఆర్‌ఎల యూనియన్ మండల ఉపాధ్యక్షులు నానాజీ, విఆర్‌ఎలు పెంచలయ్య, శ్రీనివాసులు, ప్రసన్న, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సంగం :** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగం తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకులు తహశీల్దార్ సోమ్లా నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చయ్య మాట్లాడుతూ అర్హత ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకులను వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని గ్రామ వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన 'ఉపాధి' కూలీ


కాటువేసిన విషసర్పం


చికిత్స పొందుతున్న 'ఉపాధి' కూలీ పుల్లయ్య

**ప్రజాశక్తి-నెల్లూరు**
ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఓ కూలీ పాముకాటుకు గురైన ఘటన నెల్లూరు రూరల్ మండలంలోని వెల్లంటి పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. రూరల్ మండలంలోని వెల్లంటి పరిధిలో ఉన్న సౌత్‌మోపూరు బీడు పొలాల దగ్గర ఉపాధి హామీ కూలీలు (ఎన్ఆర్ఇజిఎస్) పనులకు వెళ్లారు. పనులు చేస్తున్న తరుణంలో పొదర్తి పుల్లయ్య అనే కూలీ విషసర్పం (పింజరి) కాటుకు గురయ్యారు. ఘటనను గుర్తించిన ఇతర కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత కలిసి హుటాహుటిన దగ్గరలోని సౌత్‌మోపూరు ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు.. అక్కడి నుంచి మళ్లీ డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందిస్తున్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**
బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల సౌకర్యార్థం నూతన ఆర్‌టిసి బస్సును ఏర్పాటు చేశారు. స్థానిక మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పలు గ్రామాల నుంచి ఆ పాఠశాలకు వచ్చేందుకు బస్సు సౌకర్యం లేక సరైన సమయానికి రాలేకపోవడంతో పాఠశాల హెడ్మాస్టర్ చొరవ తీసుకుని ఆర్‌టిసి జోనల్ ఆఫీసర్ సురేష్ రెడ్డికి తెలియజేయగా ఆయన ఆత్మకూరు డిపో మేనేజర్ శివ కేశవ్ చందర్ కు వినిపించారు. ఈ క్రమంలో ఆయన నూతన ఆర్‌టిసి బస్సును ఏర్పాటు చేసి జొన్నవాడ గ్రామంలోని అమ్మవారి దేవాలయం వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేయించి బస్సును ప్రారంభించారు. ఎంపిటిసి చేవూరి వినయ్ నారాయణ, ఉప్పల మహేంద్ర, పాఠశాల చైర్మన్ కోసూరు గోపి, ఉమయ్య స్వామీ, అంకిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.


ఉదయ్‌కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

# ఐపిఎస్‌కు ఎంపికైన ఉదయ్‌కృష్ణారెడ్డికి సన్మానం

**ప్రజాశక్తి-కావలి**
జవహర్ భారతి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, కానిస్టేబుల్‌గా పనిచేస్తూ, సివిల్స్‌కు 2 సార్లు ఎంపికై, ఐ.పి.ఎస్.కు 350 ర్యాంక్‌తో సెలెక్ట్ అయిన ఉదయ్ కృష్ణారెడ్డిని బుధవారం జె.బి. కళాశాల యాజమాన్యం శాలువాలు కప్పి, పూలమాలలేసి, మొమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాలలోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో జరిగిన సన్మాన సభకు కరెస్పాండెంట్ వేణుంబాక సుధాకరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన, డాక్టర్ డి.ఆర్. కలలను సాకారం చేశారని, ఆయన స్ఫూర్తితో విద్యార్థులు బాగా చదివి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తమ విశ్వోదయ విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది అందరి కృషి వల్లే ఉదయ్ కృష్ణారెడ్డి లాంటి వారు ఉన్నత పదవులకు ఎంపికయ్యారని, అందుకు కారకులైన వారందరిని అభినందిస్తున్నానని, వారికీ ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ రాయి మాల్యాద్రి, విశ్రాంత అధ్యాపకులు జె.కృష్ణప్రసాద్ బాబులు కళాశాలలో చదివేటప్పుడు కృష్ణారెడ్డి చదువులోనూ, కాంపిటీటివ్ పరీక్షల్లోనూ, ఆటపాటల్లోనూ ముందజలోనే ఉండేవాడని, డిగ్రీ 2వ సంవత్సరం చదివేటప్పుడే ఆయనకు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడని గుర్తు చేశారు. ఈ రోజు ఐ.పి.ఎస్.గా ఎంపికై వెళుతున్న ఉదయ్ కృష్ణారెడ్డి, డి.జి.పి.గా తిరిగి వచ్చి మళ్ళీ సన్మానం చేయించుకోవాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ఉదయ్ కృష్ణారెడ్డి స్పందిస్తూ తనతో పాటుగా ఎంపికైన వారు తమను పరిచయం చేసుకుంటూ తమపేరుతో పాటు తమ యూనివర్శిటీల పేర్లు చెబితే, తానుమాత్రం తనపేరుతో పాటు జవహర్ భారతి, కావలి అని చెప్పుకున్నానని తెలిపారు. తన కళాశాలను, తన విశ్వోదయ కుటుంబ సభ్యులను ఎన్నటికీ మరువబోనని తెలిపారు. కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## యూరియా వాడకం తగ్గించాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి :** మండలంలోని రైతులు పంట పొలాలలో యూరియా వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం



మండల పరిధిలోని బండగానిపల్లి, జి. చెరువుపల్లి పంచాయతీలలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమంను నిర్వహించారు. సచివాలయ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలలో అగ్రికల్చర్ విఎఎలు అందుబాటులో ఉంటారని వారి ద్వారా గ్రామాల రైతులు వారిని సంప్రదించి ఈ సీజన్‌లో వేసిన పంటలను రైతులు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నబాబు, విఎఎ వెంకటేశ్వర్లు, పంచాయతీ రైతులు పాల్గొన్నారు.

# విఎస్ అచ్యుతానందన్‌కు నివాళులు


కావలిలో విఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-కావలి**
కేరళ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య పోరాట యోధుడు వి.ఎస్. అచ్యుతానందన్ సోమవారం మధ్యాహ్నం తిరువనంతపురంలో కన్నుమూశారు. వారి మృతికి బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఘన నివాళులర్పించింది. కావలి శివరామ సుబ్బయ్య భవనంలో ఆ అమరవీరుని చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పి.సీతారామయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. తదుపరి అందరూ పూలు అర్పించి, ఘన నివాళులు అర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి మాట్లాడుతూ అచ్యుతానందన్ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం, వారి జీవన పరిస్థితి మెరుగుదల కోసం, అలుపెరగని పోరాటాలు చేశారని కొనియాడారు. ఉన్న ప్రవాయిలార్ పోరాటంలోనూ, సమరశీల ఉద్యమాలలోనూ 85 సంవత్సరాల పాటు ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు. 8 సంవత్సరాలు అజ్ఞాత జీవితం, పోలీసుల తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని, కేరళ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు చేసినారన్నారు. కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.జాన్, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం.రాధాకృష్ణ, మధు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.


బిట్రగుంటలో..

**ప్రజాశక్తి-బిట్రగుంట :** కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్ ఆదర్శవాది అని కావలి రూరల్ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఆయన మృతికి నిరసనగా మండల సిపిఎం కార్యాలయంలో బుధవారం నాయకులు ఆయన పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షుడు అన్వర్ భాషా, రైతుసంఘం మండల కార్యదర్శి దమ్ము భాస్కర్, సిపిఎం సీనియర్ నాయకులు దమ్ము శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కొండయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య, సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, సిపిఎం విశ్వనాథరావుపేట శాఖ సభ్యులు ఎన్ రామయ్య, కడనూతల శాఖ సభ్యులు పోట్లూరి శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి బాదుల్లా, నాయకులు తదితరులున్నారు.

## 3నుంచి సిపిఐ జిల్లా మహాసభలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆగస్టు 3, 4, 5 తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగు సిపిఐ 26వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపు నిచ్చారు. ఆత్మకూరు నాలుగో నియోజకవర్గ మహాసభ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి రవితేజ కళ్యాణమండపం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాసభలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని తెలిపారు. పేదల పక్షాన నిలబడి పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని, ఆగస్టు 22, 23, 24వ తేదీల్లో రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో రానున్న రోజుల్లో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కార్యా చరణ రూపొందించి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గ సమితిని 17మందితో ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా యామాల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి సభ్యులుగా జంగం నాగరాజు, బి.హాజరతయ్య, రమణమ్మ, ఉమా, పెంచలయ్య, సుబ్బరాయుడు, నరసింహులు, మాల కొండయ్య, రమణయ్య, కొండమ్మ, సురేష్ కొంతమందిని సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, గిరిజనుల రాష్ట్ర సంక్షేమ సంఘం నాయకులు బిఎల్ శేఖర్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృక్ష సంపదను పెంచుకోవాలి

**ప్రజాశక్తి-కావలి :** సమాజంలో ప్రతిఒక్కరూ వృక్ష సంపదను పెంచుకొని స్వచ్ఛమైన గాలిని పీల్చుకుని ఆరోగ్యంగా జీవించాలని కావలి సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కావలి సబ్ కోర్టు ఆవరణంలోని ఎపిపి రామకృష్ణ తన కార్యాలయం ఎదురుగా మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.మృధుల, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, విశ్రాంత కోర్టు ఉద్యోగి టి.ఎస్.ఆర్. ఆంజనేయులు, తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## వెంగళరెడ్డి కుటుంబానికి మేకపాటి పరామర్శ

**ప్రజాశక్తి-దుత్తలూరు :** మండలంలోని భైరవరం గ్రామ పంచాయతీ సభ్యుడు వైసిపి నాయకులు ఆలూరు వెంగళరెడ్డి కుటుంబాన్ని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, సీనియర్ నాయకులు భైరవరం మాజీ సర్పంచ్ ఎల్వీ మాలకొండా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు పంచాయతీ సెక్రటరీపై విచారణ

**ప్రజాశక్తి-బిట్రగుంట :** బోగోలు పంచాయతీ సెక్రటరీ జహీర్‌పై బుధవారం కావలి డిఎల్‌పిఒ పి.వెంకటరమణ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కావలి డిఎల్‌పిఒ వెంకటరమణ మాట్లాడుతూ బిట్రగుంటకు చెందిన మిట్ట పిచ్చయ్య బోగోలు పంచాయతీ కార్యదర్శి జహీర్ అవినీతికి పాల్పడ్డారంటూ గ్రీవెన్స్ డేలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శి, ఫిర్యాదు దారుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ సురేష్, పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## విద్యతోనే విలువలు..

**ప్రజాశక్తి-బిట్రగుంట**
విద్యతోనే ప్రతి వ్యక్తికి విలువలు పెరుగుతాయని విశ్వనాథరావుపేట జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ గిరిజన కాలనీలోని విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్‌ను ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో కావలి ఉప విద్యాశాఖ అధికారి హరిప్రసాద్, కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి నరసింహారావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న మండల టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎల్.సుదీర్ బాబు, సర్పంచ్ గండూరి మంజుల, ప్రభుత్వ ఆయుష్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శృతి, జెడ్‌పి బాలుర పాఠశాల, పిడి నరసింహమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట**
ఎఎస్‌పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి.రుక్మిణి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ ఎ.సైదులు అధ్యక్షతన ఆ స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ, ఫోక్సో చట్టాలు, వివిధ రకాల చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రై సైకిళ్లు పంపిణీ

**ప్రజాశక్తి-విడవలూరు/కోవూరు**
విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు, కొడవలూరు, కోవూరు మండలాలకు చెందిన నలుగురు ఆమె ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు అండగా ఉండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పమన్నారు.

## 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ'


మేనిఫెస్టో క్యూఆర్‌కోడ్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-వరికుంటపాడు :** వరికుంటపాడు మండల కేంద్రంలో బుధవారం వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పనిచేసిన ప్రతికార్యకర్తకు ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుపోయి చేసే మోసాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఇవ్వని హామీలను కూడా నెరవేర్చని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ అలీఅహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిద్ధయ్య, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు పల్లల కొండారెడ్డి, జిల్లా బిసిసెల్ అధ్యక్షులు వంశీకృష్ణ, ఉదయగిరి నియోజకవర్గ బూత్‌కమిటీ అధ్యక్షులు చెంచి రెడ్డి, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు మానం మస్తానయ్య, మండల ఉపాధ్యక్షులు చంచల మధు, మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షులు మల్లికార్జున, మహిళా అధ్యక్షురాలు బత్తిన కొండమ్మ, జక్కం శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు :** అధికారంలోకి వచ్చేందుకు వందల సంఖ్యలో హామిలు ఇచ్చి ప్రస్తుతం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందరం కలిసి కట్టుగా రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు మెనిఫెస్టోను గుర్తు రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మండల నాయకులు సమావేశమయ్యారు. మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో 28న నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం జరగనుందని, ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి బొర్రా సుబ్బిరెడ్డి, జిల్లా యాక్టివిస్టు సెక్రటరీ చిట్టెం శ్రీనివాసులు, నాయకులు కొండారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నారాయణస్వామి, ఓబుల్‌రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణు, రామకృష్ణ, సత్యం, ఖాన్‌సా, అశోక్ రెడ్డి, కొండారెడ్డి, నాగరాజు, పద్మారెడ్డి సుధాకర్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రసాద్, ఖాదర్ బాష పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-దుత్తలూరు :** అధికారంలోకి వచ్చేందుకు వందల సంఖ్యలో హామీలు ఇచ్చి ప్రస్తుతం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందరం కలిసి కట్టుగా రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచించారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తూ రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లెక్కల లక్ష్మీకాంతమ్మ, మాలకొండ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు తుమ్మల వెంగయ్య చౌదరి, మండల కన్వీనర్ దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి, సర్పంచ్ వెంగమ్మ, మాజీ జెసిఎస్ కన్వీనర్లు శ్రీహరి నాయుడు, అన్నపురెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సు చోరీ

**ప్రజాశక్తి-సంగం**
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో నెల్లూరు పాలెం చెక్ పోస్ట్ సమీపంలో ఓ వ్యక్తి నడుపుతున్న ఆర్‌టిసి బస్సును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నుండి నెల్లూరుపాలెంకు సుమారు 50 కిలోమీటర్లు వరకు బస్సును మతిస్థిమితం లేని వ్యక్తి నడుపుతూ వచ్చాడని, అదృష్టవశాత్తు ఎవరూ ఎదురు లేకపోవడంతో ఆపద తప్పింది. ఆ వ్యక్తి బిట్రగుంట కృష్ణ విడవలూరు మండలం కంచర్ల పాలెం గ్రామానికి చెందిన వాడిని పేర్కొన్నారు.